CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 104 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శనివారం 20 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :104 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SAT 20 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకం

## కేంద్రమంత్రి ఖట్టర్ కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

- కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఖట్టర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలక చర్చ
- మెట్రో ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి
- కేంద్రానికి సవరించిన డీపీఆర్‌లు పంపినట్టు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా, శుక్రవారం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడలలో మెట్రో రైలు ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ రెండు నగరాల్లో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకమని చంద్రబాబు మంత్రికి వివరించారు. మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి సవరించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు ఆయన తెలిపారు.
ఈ డీపీఆర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ... నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం



- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ
- నెల్లూరు బీపీసీఎల్ రిఫైనరీ శంకుస్థాపనకు ఆహ్వానం
- రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో ప్రాజెక్ట్ ఏర్పాటు
- ఇప్పటికే 6,000 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రాజెక్ట్‌తో భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడి

వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్స్ కేసు... క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ



- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1%ఇ-ఎక్స్% మనీలాండరింగ్ కేసులో చర్యలు

వివరాలు 2లో..

## వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను:

### మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ



- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో

వివరాలు 2లో..

## ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

- జగన్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారన్న గంటా
- చంద్రబాబుపై ఏకవచన ప్రయోగంపై తీవ్ర అభ్యంతరకరమని వ్యాఖ్యలు
- రుషికొండ ప్యాలెస్ ఖర్చుపై జగన్ అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ
- ప్రజాధనం దుర్వినియోగం చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శలు



వివరాలు 2లో..

## బంగ్లాదేశ్‌లో దారుణం.. హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక



- బంగ్లాదేశ్ వ్యాప్తంగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలు
- దైవదూషణ ఆరోపణలతో హిందూ యువకుడి హత్య
- మమతా బెనర్జీపై బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దైవదూషణకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని అల్లరిమూక అత్యంత కిరాతకంగా కొట్టి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని ఓ చెట్టుకు కట్టేసి నిప్పంటించింది. మైమెన్‌సింగ్ జిల్లాలోని భలుకా ప్రాంతంలో జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే... భలుకా ప్రాంతంలో నివాసముంటున్న దీపు చంద్ర దాస్ స్థానికంగా ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్తపై అతడు అనుచిత వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఎలాంటి విచారణ చేపట్టకుండానే,

వివరాలు 2లో..

## 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

- జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశాలు
- నియోజకవర్గాల అభివృద్ధి, సమస్యలపై ప్రధానంగా చర్చ
- 9 మంది శాసనసభ్యులతో ముఖాముఖి భేటీలు
- మండలి బుద్ధ ప్రసాద్‌తో మొదలైన సమావేశాల పరంపర

వివరాలు 2లో..



## గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- వలస విధానంపై ట్రంప్ మరో కఠిన వైఖరి
- అమెరికాలో గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని నిలిపివేసిన ట్రంప్
- చాలా కాలంగా గ్రీన్ కార్డ్ లాటరీని వ్యతిరేకిస్తున్న ట్రంప్



పెన్ పవర్ డెస్క్:వలస విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రౌన్, ఎంఐటీ యూనివర్సిటీల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు లాటరీ వీసా ద్వారానే దేశంలోకి ప్రవేశించాడని

వివరాలు 2లో..

### అద్భుతమైన వార్తను పంచుకున్నారు...

## ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు



- అంతర్జాతీయంగా సత్తా చాటుతున్న మన అరకు కాఫీ
- నానోలాట్ సిరీస్ పేరుతో ప్రత్యేక కాఫీ.. కిలో ధర రూ. 10,000
- ఆన్‌లైన్‌లో విడుదలైన గంటల వ్యవధిలోనే పూర్తి అమ్మకాలు
- నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల కృషి ఫలితమే ఈ విజయమన్న ఆనంద్ మహీంద్రా
- ప్రత్యేక అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి




- హైదరాబాద్‌లో పీఎస్‌సీ ఛైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము
- నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు
- అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన

వివరాలు 2లో..

## కొడాలి నానికి షాక్.. క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

- మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు వినోద్ అరెస్ట్
- ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా పట్టుకున్న పోలీసులు
- వినోద్ నుంచి రూ.50 వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- గతంలో పేకాట శిబిరాలు నడిపినట్లు పోలీసుల గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గుడివాడ పోలీసులు

వివరాలు 2లో..



# అద్భుతమైన వార్తను పంచుకున్నారు... ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి చెందిన 'నానోలాట్ సిరీస్' విడుదలైన కొద్ది గంటల్లోనే అమ్ముడుపోవడంపై ఆయన స్పందించారు. ఈ శుభవార్తను పంచుకున్నందుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు. అరకు రైతులకు ఆనంద్ మహీంద్రా అందిస్తున్న నిరంతర మద్దతును చంద్రబాబు ప్రశంసించారు. ఒక సిరీస్ విడుదలైన ఒక్క రోజులో, మరొకటి కేవలం కొన్ని గంటల్లో అమ్ముడుపోవడం అరకు కాఫీ ప్రత్యేకతకు లభిస్తున్న ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని అన్నారు. అరకు కాఫీని ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్‌గా తీర్చిదిద్దిన నాంది ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అంతకుముందు, అరకు కాఫీ తాజా ఘనత గురించి ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఇక్కడి కాఫీ బ్రాండ్ 'అరకు కాఫీ' సరికొత్త రికార్డు సృష్టించింది. తాజాగా విడుదల చేసిన 'నానోలాట్ సిరీస్' కాఫీ కిలో ఏకంగా రూ. 10,000 ధర పలికింది. ఇంతటి ఖరీదైనప్పటికీ, ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన రెండో విడత కాఫీ కేవలం రెండు గంటల్లోనే పూర్తిగా అమ్ముడుపోవడం విశేషం. తొలి విడత కాఫీ 24 గంటల్లోనే అమ్ముడైంది. అత్యంత అరుదైన, స్వచ్ఛమైన కాఫీగా ఈ నానోలాట్ సిరీస్‌ను పరిచయం చేశారు. ఒక్కో రైతు తమకు కేటాయించిన చిన్న చిన్న క్షేత్రాల్లో, చాలా తక్కువ పరిమాణంలో ఈ కాఫీని పండిస్తారు. ఆ గింజలను మైక్రో-బ్యాచ్‌లలో వేయించి, వాటి సహజమైన రుచి, సువాసనలు కోల్పోకుండా ప్యాక్ చేస్తారు. అందుకే దీనికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతటి డిమాండ్ ఏర్పడింది. భారతీయ అరేబికా కాఫీకి ఇప్పటివరకు లభించిన అత్యధిక ధరలలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ అద్భుత విజయం వెనుక నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల అవిశ్రాంత కృషి ఉంది. అరకు లోయలోని గిరిజన రైతుల జీవితాలను మార్చేందుకు ఈ సంస్థ విశేషంగా పనిచేస్తోంది. సాధారణంగా ద్రాక్ష సాగులో వాడే 'టెర్రాయిర్' (%వతీతీశీఱతీ%) అనే ప్రత్యేక పద్ధతిని కాఫీ సాగులో ప్రవేశపెట్టింది. స్థానిక నేల, సూక్ష్మ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చడం ద్వారా అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ ఘనత సాధించిన నాంది ఫౌండేషన్ అధిపతి మనోజ్ కుమార్ బృందానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి" అని ఆనంద్ మహీంద్రా వివరించారు.

## ఎడిటర్ వ్యూ

# కమలంతో కయ్యం... జగన్ సిద్ధమేనా ?

వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి బీజేపీతో వైసీపీ యుద్ధం అన్నట్లుగా మారుతోంది. ఏపీలో మెడికల్ కాలేజీల వ్యవహారంలో వైసీపీ మొదటి నుంచి బిగ్ సౌండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేట్ కి ఈ కళాశాలలను అప్పగిస్తున్నారు అని వైసీపీ గట్టిగా మాట్లాడుతోంది, విద్యా వైద్యం ప్రైవేట్ పరం చేస్తున్నారు అని అంటోంది. దీని వల్ల పేదలు పూర్తిగా నష్టపోతారు అని వాదిస్తోంది. ఇక కోటి సంతకాల పేరుతో దీని మీద వైసీపీ పెద్ద ఎత్తున ఉద్యమించింది. ఈ కోటి సంతకాలను తీసుకుని వెళ్ళి గవర్నర్ కి వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.

**జైలులో పెడతా అంటూ :**

జగన్ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న విషయంలో కూటమి ప్రభుత్వం మీద ఫైర్ అవుతున్నారు. ఆయన నేరుగా చంద్రబాబు నే టార్గెట్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇతర పార్టీలను ఆయన అనడం లేదు, ఇక ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కాలేజీలుగా మారుస్తున్న విషయంలో ఎవరెవరు ఉన్నారో వారిని అందరినీ కూడా తాము అధికారంలోకి వస్తే జైలులో పెడతామని సంచలన ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలకు టీడీపీ నుంచి ఎటూ రియాక్షన్ ఉంటుంది. కానీ బీజేపీ నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ వచ్చింది. అది కూడా కూటమిలో మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్. నిజమే ఆయన రియాక్ట్ కావాల్సిందే. ఎందుకంటే ఆయనే ఆ శాఖను చూస్తున్నారు, పైగా వైద్య ఆరోగ్య మంత్రిగా ఉంటూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ఇవ్వడం వల్ల ఏపీకి మేలు జరుగుతుందని ఆయన చాలా స్పష్టంగా చెబుతున్నారు.

**దమ్ముంటే జైలులో పెట్టు :**

వైసీపీకి ఊహించని విధంగా బీజేపీ నుంచి ఘాటైన రియాక్షన్ వచ్చింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్ చేసిన ప్రకటన మీద మాట్లాడుతూ దమ్ముంటే తనను అరెస్టు చేయమని భారీ సవాల్ నే చేశారు. మెడికల్ కాలేజీలను సొంతం చేసుకున్న వారిని అధికారంలోకి వచ్చిన రెండు నెలలలో పంపుతాను అంటున్న జగన్ ముందు తనను జైలులో పెట్టించాలని సత్యకుమార్ యాదవ్ దీని మీద మాట్లాడుతూ ఫైర్ అయ్యారు జగన్ వి బెదిరింపు రాజకీయాలు అని ఆయన మండిపడ్డారు. ఇది ఆటవిక మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు.

**పీపీఎతోనే మేలు :**

తాము పేదలకు మరింత తొందరగా విద్య వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతోనే పీపీపీ మోడల్ లో వెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. అయితే జగన్ మాత్రం పీపీ విధానంలో ఆసుపత్రులు కళాశాలలు నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చే సంస్థలను వ్యక్తులను జైలుకు పంపిస్తామని చెప్పడమేంటి అని ఆయన ప్రశ్నించారు. జగన్ వారిని జైలుకు పంపించలేరు సరికదా తల వెంట్రుక సైతం పీకలేరని ఆయన అన్నారు.

**ముందు మీ జైలు చూసుకోండి :**

జగన్ అవినీతికి సంబంధిని దాదాపుగా ముప్పయి దాకా కేసులు ఉన్నాయని ఆయన తాను జైలుకు పోకుండా చూసుకుంటే బెటర్ అని మంత్రి ఎద్దేవా చేశారు. నిజానికి ఈ పీపీపీ విధానం అన్నది కేంద్ర ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయం అని మంత్రి అంటున్నారు. ఎన్డీయే ప్రభుత్వం నీతి అయోగ్ ప్రతిపాదనతో తీసుకున్న డెసిషన్ అన్నారు. అలాగే న్యాయ స్థానాలు, పార్లమెంటరీ స్థాయీ సంఘం దీనిని సమర్థించాయని చెప్పారు. కేవలం ఏపీ మాత్రమే కాదు దేశంలో 29 రాష్ట్రాలలో ఈ పీపీపీ మోడల్ అమలు అవుతోందని మంత్రి చెప్పారు. అందువల్ల జగన్ కి కనుక ధైర్యం ఉంటే తనను జైలుకు పంపించాలని ఆలాగే తన మీద సీబీఐ విచారణ కోరాలని ఆయన సవాల్ చేశారు.

**మధ్యలో బీజేపీ :**

నిజానికి బీజేపీ ఈ విధంగా అనూహ్యంగా మధ్యలోకి వస్తుందని వైసీపీ ఊహించి ఉండదని అంటున్నారు. ఇది కేవలం టీడీపీ వర్సెస్ వైసీపీగా మారిస్తే రాజకీయంగా తమకు లాభంగా ఉంటుందని వైసీపీ వ్యూహంగా ఉంది. కానీ ఏకంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఇలా అన్నీ ముందుకు వస్తే కనుక వైసీపీ ఏమి చేస్తుందన్నదే అతి పెద్ద చర్చగా ఉంది. జగన్ కూడా ఈ తీరున బీజేపీ మంత్రి నుంచి ఘాటు రియాక్షన్ ఊహించి ఉండరని అంటున్నారు. ఇప్పటిదాకా వైసీపీ బీజేపీని విమర్శించినది లేదు, ఏ విషయం అయినా కూడా టీడీపీనే టార్గెట్ చేస్తూ వస్తోంది. మరి బీజేపీ ఇంత క్లారిటీగా చెప్పిన తరువాత ఏకంగా మంత్రి సవాల్ చేసిన తరువాత వైసీపీ మౌనంగా ఉంటే ఏ మాత్రం కుదరదు, అలాగని కమలంతో కయ్యానికి సిద్ధంగా ఉంటుందా అన్నదే ఇపుడు ఆసక్తిని కలిగించే విషయంగా ఉంది. చూడాలి మరి. ఈ బిగ్ ట్విస్ట్ లో వైసీపీ ఎలా రియాక్ట్ అవుతుందో.

# గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

తేలడంతో, గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ ఆదేశాల మేరకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తెలిపారు. "ఇంతటి ఘోరానికి పాల్పడిన వ్యక్తిని మన దేశంలోకి అసలు అనుమతించాల్సింది కాదు" అని ఆమె పేర్కొన్నారు.
పోర్చుగల్ జాతీయుడైన క్లాడియో నెవెస్ వాలెంటె (48), బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు జరిపి ఇద్దరు విద్యార్థులను చంపి, మరో తొమ్మిది మందిని గాయపరిచాడు. అలాగే ఎంఐటీలో ఒక ప్రొఫెసర్‌ను కూడా హత్య చేశాడు. ఆ తర్వాత గురువారం సాయంత్రం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడు 2017లో డైవర్సిటీ వీసా లాటరీ ద్వారానే చట్టబద్ధమైన శాశ్వత నివాస హోదా పొందాడని యూఎస్ అటార్నీ లియా ఫోలీ తెలిపారు. అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల వారికి ప్రతి ఏటా లాటరీ పద్ధతిలో 50,000 గ్రీన్ కార్డులు జారీ చేసేందుకు కాంగ్రెస్ ఈ డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ట్రంప్ చాలాకాలంగా ఈ లాటరీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. తాజా ఘటనను కారణంగా చూపి తన వలస విధాన లక్ష్యాలను ముందుకు తీసుకెళుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

# బంగ్లాదేశ్‌లో దారుణం..హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక

- మొదటి పేజి తరువాయి

వందలాది మందితో కూడిన మూక అతడిని చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి హతమార్చింది. ఆ తర్వాత మృతదేహానికి నిప్పు పెట్టినట్లు సమాచారం. మృతుడిని దీపు చంద్ర దాస్‌గా భలుకా పోలీసులు ధృవీకరించారు. ఈ ఘటనపై బీజేపీ పశ్చిమ బెంగాల్ శాఖ తీవ్రంగా స్పందించింది. దీపు చంద్ర దాస్‌ను కొట్టి, ఉరితీసి, సజీవదహనం చేశారని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసతో ఈ ఘటనను పోల్చింది. బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులు దీపు చంద్ర దాస్‌ను కిరాతకంగా చంపేశారు. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అదుపు చేయనప్పుడు, మైనారిటీలకు రక్షణ కరవైనప్పుడు ఎలాంటి దారుణాలు జరుగుతాయో ఈ ఘటనే నిదర్శనం" అని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ తన రాజకీయ ప్రయోజనాల కోసం హిందువులను రెండో శ్రేణి పౌరులుగా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో దేశవ్యాప్తంగా అశాంతి నెలకొంది. విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతి తర్వాత పలు ప్రాంతాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిట్టగాంగ్‌లోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వద్ద కూడా నిరసనకారులు భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.
"అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు. దేశ రాజకీయాల్లో ఎంతో సీనియరైన, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఏకవచనంతో సంబోధించడం, చంద్రబాబు గారి మాటలు విన్న కలెక్టర్లు తలలు బండకేసి బాదుకోవాలి అంటూ అభ్యంతర వ్యాఖ్యానాలు చేయడం తీవ్ర ఆక్షేపణీయం. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.453 కోట్లు ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడా మొత్తం రూ.240 కోట్లేనని బుకాయించడం ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రూ.7 కోట్ల ఆదాయం వచ్చే టూరిజం భవనాలను
వైసీపీ హయాంలో కూలగొట్టారు. ప్రత్యేకంగా తన కుటుంబం కోసం ప్యాలెస్ కట్టుకోవడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రశ్చాతాపం చెందకుండా "రుషికొండ ప్యాలెస్ బ్రహ్మాండమైన భవనం, విశాఖకు తలమానికం.. ప్రత్యేక ఆకర్షణ.." అంటూ గొప్పలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

**మహిళల పట్ల సున్నితత్వం అవసరం**

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

**'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర**

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు దృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే
అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు.
"త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

# కొడాలి నానికి షాక్.. క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

మాజీ మంత్రి, గుడివాడ వైసీపీ నేత కొడాలి నానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ప్రధాన అనుచరుడు, రాజకీయ సలహాదారు అయిన కూనసాని వినోద్‌ను గుడివాడ వన్ టౌన్ పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా వినోద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన వద్ద నుంచి రూ.50 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వినోద్ ఎలాంటి అడ్డూ అదుపూ లేకుండా పేకాట శిబిరాలు నిర్వహించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా ఆయన అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు
రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో నిమగ్నమై ఉండగా వినోద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, వినోద్‌ను విచారిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కొడాలి నానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న వినోద్ అరెస్ట్ కావడం స్థానికంగా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది. ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి
అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు. ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

## హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ... నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో ఈ సాయంత్రం భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయనున్న బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కేంద్ర మంత్రిని ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిని, దాని ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వివరించారు. సుమారు రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్ట్, దేశంలోనే అతిపెద్ద సమీకృత ఇంధన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 6,000 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, పరిశ్రమకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను కూడా అందించిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ విజయవంతంగా పూర్తయిందని, పర్యావరణ అనుమతులు కూడా త్వరలోనే రానున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్ట్ పనులు అన్ని దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. ఈ రిఫైనరీ ఏర్పాటుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు, పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- మొదటి పేజి తరువాయి

'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. "ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

# వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు. ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు. అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

## క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం ) కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి. విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

## కానిస్టేబుల్‌గా నియమితులైన బాబురావుకు బిజెపి నాయకులు ఘన సన్మానం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్19:**జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ, ఏలుగు రాతిబంధ గ్రామానికి చెందిన లకే బాబురావు కానిస్టేబుల్‌గా నియమితులయ్యారు. నియామక పత్రాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోం మంత్రి అనిత చేతుల మీదుగా అందించబడ్డాయి. గ్రామస్తులు బాబురావును ఘనంగా స్వాగతించి సన్మానించారు. బిజెపి మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ "రహదారి సౌకర్యం లేని గ్రామానికి బాబురావు ఉద్యోగం సాధించడంతో గర్వకారణం. గ్రామ అభివృద్ధికి యువత తోడ్పడాలి" అన్నారు. బాబురావుకు బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు రీమల పాల్, లకే ప్రసాద్, లకే రాము పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## భూ వివాదాల్లో రాజకీయ జోక్యానికి తావు లేదు




- సౌండ్ పొల్యూషన్‌పై కఠిన చర్యలు
- కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో సీ.ఎం చంద్రబాబు, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ స్పష్టం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 19** :రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల్లో రాజకీయ నా యకుల జోక్యాన్ని ఏమాత్రం సహించబోమని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన కీలక సమావేశంలో ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లా ల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివా దాల్లో రాజకీయ నాయకుల ప్రమేయం ఉందన్న ఫిర్యాదులు తమ ద ృష్టికి వచ్చాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. ముఖ్యంగా విశాఖ జోన్‌లో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నా యని, రాజకీయ జోక్యం వల్ల అధికారులు కూ డా స్వేచ్ఛగా వ్యవహరించలేని పరిస్థితి ఏర్పడు తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భూ వివాదాల్లో రాజకీయ నాయ కుల జోక్యాన్ని పూర్తిగా అడ్డుకోవాలని సీ.ఎం చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విశాఖ, విజ యనగరం, అనకాపల్లి తదితర జిల్లాల్లో రాజకీ య జోక్యంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరి మీదైనా ఫి ర్యాదు వచ్చినా విచారణ చేసి చర్యలు తప్పవ ని ఆయన హెచ్చరించారు.అదే సమావేశంలో సౌండ్ పొల్యూషన్ అంశంపై కూడా ఉప ము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గట్టిగా స్పందిం చారు. మతం పేరుతో అధిక శబ్దంతో కార్యక్ర మాలు, వేడుకలు, ప్రార్థనలు నిర్వహించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడైనా చట్టం మరియు సుప్రీంకోర్టు ఆదేశాలే అమలులో ఉంటాయని, నిర?యించిన డెసిబు ల్స్ పరిమితిలోనే శబ్దం ఉండాలని తెలిపారు.
సౌండ్ పొల్యూషన్‌కు సంబంధించి ఉన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయా లని అధికారులను ఆదేశిస్తూ, ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉపాధి హామీ పథకం విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం మౌన నిరసన



- గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 19 :-** కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని, దానిని కాపాడుకోవడం కూలీల ముందున్న ప్రధాన కర్తవ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చింతపల్లి పాత బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహం ఎదుట సీపీఎం కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, 2005కు ముందు గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని కూలీలు, చిన్న రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చి కోట్లాది మంది గ్రామీణ ప్రజలకు ఏడాదికి కనీసం వంద రోజుల ఉపాధి లభించిందన్నారు. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి కేటాయించే బడ్జెట్‌ను క్రమంగా తగ్గిస్తూ వచ్చిందని ఆరోపించారు. ప్రస్తుతం చట్టాన్నే బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టానికి బదులుగా కొత్త పేరుతో మత, సామాజిక రంగు పులిమే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. వంద రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నామని చెబుతూనే, ఖర్చులో కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం వల్ల రాష్ట్రాలు నిధుల కొరతతో పనులు చేపట్టలేని పరిస్థితి వస్తుందని అన్నారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం మాత్రమే భరించేవని గుర్తు చేశారు. వ్యవసాయ పనుల సమయంలో 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేయాలనే మార్పులు దారుణమని, భూస్వాముల ఒత్తిడితోనే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉపాధి కూలీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, తంగుల రఘునాథ్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ ప్రజల నమ్మకానికి నిలవాలి గణబాబు

### మరిడిమాంబ కల్యాణమండపంలో అధికారులు, క్యాడర్‌తో ఆత్మీయ సమావేశం



**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 19 :**ప్రభుత్వ విప్ గణబాబు అధ్యక్షతన 40, 61, 62, 63 వార్డులకు చెందిన సచివాలయ సిబ్బం ది, క్యాడర్‌తో "డిన్నర్ విత్ ఆఫీసర్స్ అండ్ క్యాడర్" కార్యక్రమం మరిడిమాంబ కల్యాణ మండపంలో ఆత్మీయంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, సచి వాలయ సిబ్బంది పూర్తిస్థాయి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిం చాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా చేరేలా అధికా రులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, ములగాడ ఎంఆర్‌ఓ, పీ4 ఆఫీసర్, జీవిఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సివిల్ సప్లయర్స్ ఏఎస్‌ఓతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే నాలుగు వార్డులకు చెందిన కూటమి నాయకు లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కులను గణబాబు అందజేశారు.
ఈ సమావేశం అధికారులుక్యాడర్ మధ్య సమన్వయం, సౌహార్ద్రాన్ని మరింత బలోపేతం చేసినట్లు పాల్గొన్నవారు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల అమలు



**జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టమైన ఆదేశాలు**

**"పర్యావరణంలో అవకాశాలు" అంశంతో జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 19 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అమలవుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల ను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశిం చారు. మూడో శనివారం జిల్లావ్యాప్తంగా ఈ వారం థీమ్‌గా నిర్ణయించిన "పర్యావరణంలో అవకాశాలు" అంశంపై విస్తృత స్థాయిలో కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పట్టణ స్థానిక సంస్థలు , పరిశ్రమ భాగస్వాములు, రీసైక్లర్లు, ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్లు స్టార్టప్‌లు తదితర సంస్థల ప్రతినిధులతో కలిసి నెట్‌వర్కింగ్ ఈవెం ట్లు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలు స్టార్టప్‌లు, స్థానిక వ్యాపా రులు అభివృద్ధి చేసిన రీసైకిల్, అప్‌సైకిల్, పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించేందు కు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని అధికా రులకు సూచించారు.అదేవిధంగా వ్యర్థాల నుంచి సంపద సృష్టించే విధానాలపై అవగా హన కల్పించేలా బయోగ్యాస్ ప్లాంట్లు, బయో ఎంజైమ్ తయారీ యూనిట్లు, కంపోస్టర్లు, రీసైకి ల్ టైల్స్, ఇంధన బ్రికెట్లు వంటి సాంకేతిక పరిజ్ఞా నాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.పునరుత్పాదక శక్తి, గ్రీన్ మొబిలిటీ రంగాల్లో పనిచేస్తున్న స్టార్టప్‌లను ప్రోత్సహించ డంతో పాటు, తక్కువ ఖర్చుతో గాలి నాణ్యత పర్యవేక్షణ పరికరాలు,ఎలక్ట్రిక్ వాహన సేవలు వంటి ఆవిష్కరణలను ప్రజలకు పరిచయం చేయాలని, వాటికి తగిన ప్రోత్సాహం కల్పించే లా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమాల్లో అన్ని జిల్లా స్థాయి, జోనల్ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా కార్యక్రమాల పర్యవేక్ష ణ, నివేదికల సమర్పణ బాధ్యతలను లిలిచీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కు నోడల్ అధికారిగా అప్పగిం చినట్లు తెలిపారు. కార్యక్రమాలకు సంబంధించి న ఫోటోలు, వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సింహాచలంలో రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

**భార్య, బాలుడు పరిస్థితి విషమం**



**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబరు 19 :** సింహాచలం గోశాల వాసుదేవ ఫంక్షన్ హాల్ సమీపంలోని మధ్య రోడ్డులో శుక్రవారం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పల్సర్ బైక్‌ను తప్పించబోయే ప్రయత్నంలో ఒక ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే భర్త మృతి చెందగా, భార్యతో పాటు ఆరు సంవత్సరాల బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన మహిళను, బాలుడిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతివేగం మరియు రోడ్డు భద్రతా నియమాల పాటించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. రోడ్డు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది.

## ఐస్‌క్రీమ్ వాహనం ఢీ.. బాలుడికి గాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**మండలంలోని రింతాడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న మామిడి శైలేష్, పాఠశాల ముగిసిన తర్వాత ఇంటికి నడిచి వెళ్తున్న సమయంలో ఐస్‌క్రీమ్ వాహనం ఢీ కొట్టింది.ఈ ఘటనలో బాలుడికి తల మరియు కాళ్లకు గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే స్పందించి శైలేష్‌ను ఆటోలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు గాయాలు తీవ్రంగా ఉన్నందున మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.
పాఠశాల సమయం ముగిసే సమయంలో గ్రామ రహదారులపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాల సమీపంలో వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అనుమతులేకుండా తిరిగే వాణిజ్య వాహనాలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆయుర్ జీవా వ్యవస్థాపకురాలు జన్మదిన వేడుకలు సందర్భంగా దత్తత తీసుకుని ఎస్. సుబ్బలక్ష్మి

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 19:** అయర్ జివా వ్యవస్థాపకు ఎస్ .సుబ్బలక్ష్మి పుట్టినరోజు వేడుక అంబేద్కర్ స్కూల్లో జరుపుకున్నారు.
ఈ సందర్భంలో, ఆమె ఒక ఒంటరి తల్లి దత్తత తీసుకుని, ఆ విద్యార్థికి వార్షిక పాఠశాల ఫీజు ?14,000/- అందించారు. అలాగే ప్రతి నెలా ఆ విద్యార్థి విద్యా అవసరాలు మరియు చదువుకు కావాల్సిన సామగ్రికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. బర్త్డే పార్టీలకన్నా ఇలాంటి పిల్లలు చదువులు కోసం ఎవరో ఒకరిని దత్తత తీసుకొని వాళ్లకి సహకరిస్తే చాలా బాగుంటుందని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ,
"బర్త్‌డే సందర్భంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా ప్రశంసనీయమైన విషయం" అని పేర్కొన్నారు.
అదనంగా, పాఠశాలలోని ప్రతి విద్యార్థికి స్వీట్స్ పంపిణీ చేసి, పిల్లలతో మాట్లాడి, వారు ప్రేమతో అప్పటికప్పుడు పిల్లలు వేసిన ఆర్ట్స్ వేసి ఇచ్చారు. అది ఆర్ట్ కాదు ఆ పిల్లల లిటిల్ ఆర్ట్. వాటికి ఎంతో మురిసిపోయారు.



# ఘనంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు. ర్యాలీ.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు..!

* హుకుంపేటలో డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో. పోలియో చుక్కల అవగాహన ర్యాలీ.




**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 19 :** అల్లూరి సీతారామ జిల్లా అరకు నియోజకవర్గ హుకుంపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో డాక్టర్ సౌజన్య నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆమె అన్నారు.

ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు పై అవగాహన కలిగి ఉండాలని వారి వారి కుటుంబంలో ఉన్న చిన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని తద్వారా పోలియో భూతాన్ని తర్మవచ్చని అన్నారు.

ఆదివారం రాష్ట్రమంతా నిర్వహిస్తున్న పోలియో చుక్కల కేంద్రాలను ఐదు సంవత్సరాలలోపు పిల్లల కలిగి ఉన్న తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని వారి పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలను వేయిపించాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు పి హెచ్ ఎన్ లు ఆశాలు. హెల్త్ అసిస్టెంట్లు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## అర్ధాంతరంగా మిగిలిపోయిన పాఠశాల భవనాల పనులు పూర్తి చేయండి..!

* పాఠశాల భవనాలు పూర్తి చేయాలని ఐ టి డి ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రం అందించిన సర్పంచ్. సమెడ వెంకట పూరి?మ.




**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 19** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో. గల సగం లో ఆగిపోయి ఉన్న మోడల్ ప్రైమరీ పాఠశాల భవనం పూర్తి చేయాలి అని సర్పంచ్ పూరి?మ ను ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ కోరారు. సర్పంచ్ పూరి?మ ఇదే విషయాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అయినటువంటి తిరుమణి. శ్రీ పూజకు వినతి పత్రం అందజేయడం జరిగింది. హుకుంపేట గ్రామం లో గల పాఠశాలకు సొంత భవనం లేక హై స్కూల్ భవనం లో తరగతులు నిర్వహిస్తున్నారు అని,ఇటీవలే భారీ వర్షాలు కారణంగా ప్రస్తుతం ఉన్న భవనంలో భారీ వృక్షం పడడం వలన భవనం సిదిలావస్థలో ఉంది అని, ప్రస్తుతం 2025 వ సంవత్సరం నుంచి పాఠశాల కు మోడల్ ప్రైమరీ పాఠశాలగా చేసిరు అని, ప్రస్తుతం పాఠశాల లో 66 మంది విద్యార్థులు విద్యను అభసిస్తున్నారు అని, నిబంధన ప్రకారం తరగతి కి ఒకరు చొప్పున మొత్తం 5 గురు ఉపాధ్యాయులు ను నియమించి ఉన్నారు అని, ప్రస్తుతం 1 నుండి 5 వ తరగతి వరకు ఒకే భవనం లో తరగతులు నిర్వహిస్తున్నారు అని, ఈ స్కూల్ కు ఇంతకు ముందు నిర్మాణం పనులను ప్రారంభించినప్పటికీ అది మధ్యలోనె పిల్లర్స్ స్థాయి వరకు వచ్చి ఆగిపోయింది. కావున హుకుంపేట గ్రామం లో మోడల్ ప్రైమరీ స్కూల్ ని పూర్తి చేయాల్సింది గా ప్రాజెక్ట్ అధికారిని సర్పంచ్ పూరి?మ కోరారు.తక్షణమే పాఠశాల భవనం పూర్తి అయ్యే విదంగా చర్యలు తీస్కుంము సమస్య పై సానుకూలంగా స్పందించారు. అని వెంకటపూరి?మ అన్నారు.

## ద్రోణంరాజుకి కాంగ్రెస్ శ్రేణులు నివాళి



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 19:**ఉత్తరాంధ్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీ ద్రోణంరాజు సత్యనారాయణ 93 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఆధ్వర్యంలో జరిగాయి. సిరిపురం జంక్షన్ లో ఉన్న ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహానికి ఆమె పూల మాల వేసి, మూడు రంగుల కండువా కప్పి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాజకీయాలలో స్వర్గీయ ద్రోణంరాజు చెరగని ముద్ర వేశారని, వుడా చైర్మన్ గా, ఎంపీగా అదుతేమైన పాలన అందించారని, ఎంవీపీ లాంటి కాలనీ ఆయన హయాంలోనే రూపొందిందని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి, కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం,మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి చాలా ఇష్టమైన నాయకుడని ప్రియాంక తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కాండవ గాయత్రి, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, డా. విజయ్ చంద్రా, వార్డు అధ్యక్షులు వేమూరి సురేష్, భోగవరపు శ్రీనివాస్, ఈగల మోహన్ సాయి, సీనియర్ నాయకులు కస్తూరి వెంకటరావు, సోడాదశి సుధాకర్, ముక్క రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు వినియోగదారుల హక్కులు పై అవగాహన కల్పించిన వినియోగదారుల ఫోరం. కమిటీ సభ్యులు.**




**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 19.** అల్లురి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుక్కుపేట మండల కేంద్రంలో. జాతీయ వినియోగదారుల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. హుకుంపేట మండల కేంద్రంలో గల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వినియోగదారుల ఫోరమ్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆటలు పోటీలు జరిపించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులచే వినియోగదారుల వారోత్సవం పై ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వారి యొక్క హక్కులను తెలుసుకోవాలని సూచించారు అలాగే కాలం చెల్లిన వస్తువులను నకిలీ వస్తువులను ప్రతి వినియోగదారుడు గుర్తుంచుకోవాలని దానికి తగ్గట్టు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో వివరించారు అనంతరం ప్రతి దుకాణదారుడు అమ్మకం జరిపిన ప్రతి వస్తువుకు రసీదు కచ్చితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా వారు అన్నారు అంతేకాకుండా రైతులు కూడా నష్టపోకూడదని వ్యాపార లావాదేవీలలో పలు జాగ్రత్తలు వహించాలని అన్నారు రైతు దగ్గర కొనుగోలు చేస్తున్న వ్యాపారులు కాటాలను ఖచ్చితమైన. నాణ్యత పరిమాణాలను ప్రభుత్వ ముద్రలు కలిగి ఉండాలని ఒకవేళ అలాంటి లేని వాటిని గుర్తిస్తే క్రిమినల్ కేసులు పెడతారని ఫోరమ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో. హుకుంపేట మండల వినియోగదారుల సంఘం మండల మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కే భైరవమూర్తి టి రామస్వామి పి శివకుమార్ బి చిట్టిబాబు ప్లీజ్ సోములు వాసు చందు సత్యనారాయణ తదితరులు. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు

## మారుమూల గ్రామాల పాఠశాలల్లో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు పర్యటన

**300 మంది గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నుల పంపిణీ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:** గూడెం కొత్త వీధి మండలంలోని మారుమూల గ్రామాల్లో చదువుతున్న పేద గిరిజన విద్యార్థుల కోసం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్. రాయవరం మండల పి.ఆర్.టి.యు సంఘం దాతల సహకారంతో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, కథల పుస్తకాలు, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు.మండలంలోని తీములబంధ, కుంకుమపూడి, సాగులు, ఈతరోబ్బలు, చీడిగొంది తదితర మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను శుక్రవారం ఉదయం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని, కష్టపడి విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి.ఆర్.టి.యు ఆడిట్ కన్వీనర్ డి. గోపినాథ్, విశాఖపట్నం జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షుడు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిలర్ కె. మస్త్యలింగం, పి.ఆర్.టి.యు అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షుడు యు.వి. గిరి, రాష్ట్ర ఆదివాసీ సంఘం ఉపాధ్యక్షుడు లోచల రామకృష?, గిరిజన ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. కాళేశ్వరరావు, జనరల్ సెక్రటరీ కె. మల్లేశ్వరరావు, మండల పి.ఆర్.టి.యు అధ్యక్షుడు కె. వసంత కుమార్, డి.టి.ఎఫ్ అధ్యక్షుడు ఎస్. వినోద్ కుమార్, గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ముక్కలి కామేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చెయ్యండి

**పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే గణేష్ పిలుపు**




**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 19) :**ఈనెల 21న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఓ వీడియోను విడుదల చేశారు. ఇప్పటికి 14 సంవత్సరాల నుంచి తమ అభిమాన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పెద్దబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మొదట తాను రక్తం ఇచ్చి ఈ శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుందని, తరువాత మిగతా నాయకులు కార్యకర్తలు రక్తదానం చేయాల్సి ఉంటుందన్నారు. మండలాల్లో రక్తదానంలో పాల్గొన్న అనంతరం నాయకులు, అనుకున్న ప్రకారం సేవా కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు.

## మారుమూల గ్రామాల పాఠశాలల్లో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు పర్యటన

**300 మంది గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నుల పంపిణీ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:** గూడెం కొత్త వీధి మండలంలోని మారుమూల గ్రామాల్లో చదువుతున్న పేద గిరిజన విద్యార్థుల కోసం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్. రాయవరం మండల పి.ఆర్.టి.యు సంఘం దాతల సహకారంతో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, కథల పుస్తకాలు, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు.మండలంలోని తీములబంధ, కుంకుమపూడి, సాగులు, ఈతరోబ్బలు, చీడిగొంది తదితర మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను శుక్రవారం ఉదయం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని, కష్టపడి విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి.ఆర్.టి.యు ఆడిట్ కన్వీనర్ డి. గోపినాథ్, విశాఖపట్నం జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షుడు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిలర్ కె. మస్త్యలింగం, పి.ఆర్.టి.యు అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షుడు యు.వి. గిరి, రాష్ట్ర ఆదివాసీ సంఘం ఉపాధ్యక్షుడు లోచల రామకృష?, గిరిజన ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. కాళేశ్వరరావు, జనరల్ సెక్రటరీ కె. మల్లేశ్వరరావు, మండల పి.ఆర్.టి.యు అధ్యక్షుడు కె. వసంత కుమార్, డి.టి.ఎఫ్ అధ్యక్షుడు ఎస్. వినోద్ కుమార్, గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ముక్కలి కామేశ్వరరావు, ఎంఈఓ-2 రామన్న, ఏపీటీఎఫ్ యూనియన్ నుండి నాడెల్లి దారబాబు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా వేంపాటి తలుపులు



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 19) :** అల్లూరి సీతారామరాజుజిల్లా, కొయ్యూరు మండలం, కంఠారం గ్రామానికి చెందిన వేంపాటి తలుపులు అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఇన్చార్జి జక్కు నరసింహమూర్తి తెలిపారు. ఈ నియామక పత్రాన్ని నర్సీపట్నంలో ఏ.ఎస్.డబ్ల్యూ.ఒ బాబురావు, జక్కు నరసింహమూర్తి, అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎల్. ఎల్లాజీ, టీచర్ ఎ.రమణమూర్తి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తలుపులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేంపాటి తలుపులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తానని, ఎవరికి అన్యాయం జరిగిన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవినిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి కు ధన్యవాదాలు తెలిపారు.

## గూడెం కొత్త వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన కూటమి నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**గూడెం కొత్త వీధి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ను కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పరిపాలనలో మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా పోలీస్ శాఖ సహకారం అందించాలని ఆకాంక్షించారు. అలాగే గూడెం కొత్త వీధి మండలానికి సంబంధించిన పలు సమస్యలపై సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో విస్తృతంగా చర్చించినట్లు నాయకులు తెలిపారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కొండలరావు, బీజేపీ మండల అధ్యక్షులు కాకురి శేఖర్, గూడెం కొత్త వీధి 1, 2 ఎంపీటీసీలు రీమల రాజేశ్వరి, పసుపులేటి నాగమణి, జనసేన ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, బీజేపీ జిల్లా నాయకులు బోండ్ల చిరంజీవి, రీమల పాల్, దేవరపల్లి ప్రెసిడెంట్ సిరీబాల బుజ్జిబాబు, కుమారి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్.

- విద్యార్థుల ఆలోచన విధానాన్ని గుర్తించి అభినందించిన ఎమ్మెల్యే.
- జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్. 19.పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల కేంద్రంలోని డి.వి.ఎం.ఎం స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా ప్రారంభించారు.అనంతరం ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు శాస్త్రసాంకేతిక అంశాలపై రూపొందించిన నమూనాలు,ప్రయోగాత్మక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే వారి ఆలోచనలను అభినందిస్తూ ప్రోత్సహించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు.వివిధ అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి విజ్ఞాన స్థాయిని,పరిశోధన పటిమను తెలియజేస్తాయని అన్నారు.ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గనిర్దేశం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థుల ప్రతిభను,వారి ఆలోచనలను ఎమ్మెల్యే అభినందించారు.భవిష్యత్తులో మరింత వినూత్న ఆవిష్కరణలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ,జిల్లా విద్యాశాఖ అధికారులు,జిల్లాలోని వివిధ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతం లో మంచి నీటి సరఫరా పై కార్యచరణ




**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 19** పారిశ్రామిక ప్రాంతం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జోన్ -- 6 వాటర్ రిసోర్స్ అభివ ృద్ధిపై సంబంధిత అధికారులతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు.నియోజకవర్గం లో గల పలు నీటి సమసలపై పల్లా శ్రీనివాసరావు అధికారులతో చర్చించారు.జోన్ -- 6 పరిధిలో నీటి సరఫరా సమస్యల పరిష్కారం త్వరగా చేయాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివ ృద్ధిపై విస్త ృతంగా చర్చించారు. ప్రజలకు నిరంతర, నాణ్యమైన నీటి సరఫరా లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో సంబంధిత అధికారులు, నియోజకవర్గ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## దొడ్డికొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు - పాస్టర్లకు ఘన సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ-2 గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా పలు దైవజనులు క్రిస్మస్ పర్వదిన శాంతి సందేశాలను గ్రామ ప్రజలకు వినిపించారు. ప్రేమ, ఐక్యత, సోదరభావం, సేవా ద ృక్పథం క్రిస్మస్ యొక్క ప్రధాన లక్ష్యాలని వారు వివరించారు.అనంతరం దైవజనుల సేవలను గుర్తించి స్థానిక సంఘస్తులు, విలేఖరి మాదిరి చంటిబాబు దంపతులు దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఉపాధ్యాయులు గెమ్మెల కామేశ్వరరావు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా చీరలను పంపిణీ చేసి క్రిస్మస్ వేడుకలకు మరింత వైభవాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం. మోషే, పాస్టర్ వంతల రాజేష్ పాల్, పాస్టర్ కె. కోరేశ్, పాస్టర్ వసంత పాల్, పాస్టర్ కె. సాల్మన్ రాజు, పాస్టర్ పి. నాని బాబు, పాస్టర్ ఎస్. జాన్ పాల్, పాస్టర్ దేవరాజు, పాస్టర్ పౌల్ రాజు, పాస్టర్ ఇమ్మానియేల్, పాస్టర్ ఇశ్రాయేలు తదితర దైవజనులను ఘనంగా సన్మానించారు.ఈ క్రిస్మస్ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం నింపుతూ, సోదరభావాన్ని పెంపొందించేలా అత్యంత శాంతియుతంగా, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించబడ్డాయి.

# పీపీపీపై జగన్ బెదిరింపులు ప్రజాస్వామ్యానికి ముప్పు పల్లా శ్రీనివాసరావు

- ఢిల్లీలో మద్దతు రాష్ట్రంలో వ్యతిరేకత
- 'ఒక మాట గల్లీలో, ఇంకో మాట ఢిల్లీలో'
- రాజకీయ నాటకం కమీషన్లు పోతాయనే భయంతోనే పీపీపీపై జగన్ ఉలిక్కిపాటు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్ , డిసెంబర్ 19 :**పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానానికి మద్దతు తెలిపిన వారిని అధికారంలోకి వచ్చిన వెంటనే అరెస్టు చేస్తామని వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడి అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు తీవ్రంగా మండిపడ్డారు.మనమంతా డా. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో జీవిస్తున్నామని, జగన్ తాత రాజారెడ్డి రాసిన రాజ్యాంగంలో కాదని ఆయన ఘాటు వ్యాఖ్య లు చేశారు.ప్రపంచవ్యాప్తంగా అభివ ృద్ధికి పబ్లి క్ ప్రైవేట్ భాగస్వామ్యం కీలకమని అంగీకరిస్తున్న వేళ, పీపీపీకి మద్దతిచ్చిన వారిని జైలుకు పం పుతామంటూ బెదిరించడం నియంత ృత్వ ఆలో చనలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఎన్నికల్లో జగన్‌కు గుణపాఠం చెప్పిన ప్పటికీ ఆయన వైఖరిలో మార్పు రాలేదని, అదే అహంకారంతో రాజకీయ డ్రామాలు కొనసాగిస్తు న్నారని ఎద్దేవా చేశారు.పీపీపీపై అరెస్టుల బెది రింపులతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న పారిశ్రామికవేత్తలను భయభ్రాం తులకు గురి చేస్తున్నారని పల్లా ఆరోపించారు. వైసీపీ పాలనలోనే అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచిపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ తాటాకు చప్పుళ్లకు ఎవ్వరూ భయపడరని, చట్టాలు అతిక్రమించినవారే జైలు గడపాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు రాను న్న ఎన్నికల్లో మరోసారి జగన్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

గవర్నర్‌కు అందజేశామని చెబుతున్న కోటి సంతకాలు నిజమైతే, వాటికి సంబంధించిన ఆధార్ వివరాలను ఎందుకు బహిర్గతం చేయ డం లేదని ప్రశ్నించారు. ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ముందు పీపీపీ మోడల్‌కు మద్దతు తెలిపిన వైసీపీ ఎంపీలు, రాష్ట్రానికి వచ్చాక దానికి వ్యతిరేకంగా నకిలీ ఉద్యమాలు చేయడం ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఇంకో మాట అనే జగన్ రాజకీయ నాటకానికి నిదర్శనమ న్నారు.పీపీపీ విధానం ప్రైవేటీకరణ కాదని, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న మోడల్ అని పల్లా స్పష్టం చేశా రు. పీపీపీ ద్వారా నిర్మించే మెడికల్ కాలేజీలు ప్రభుత్వ కాలేజీల పేరుతోనే కొనసాగుతాయని, యాజమాన్యం, పరిపాలన, పర్యవేక్షణ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని తెలి పారు. అడ్మిషన్లు, ఫీజులు, సేవల ప్రమాణాలన్నీ ప్రభుత్వమే నిర?యిస్తుందని, ప్రైవేట్ భాగస్వా మికి ఇష్టారాజ్యంగా వ్యవహరించే అవకాశం లేదన్నారు. ఈ కాలేజీల్లో 70 శాతం పడకలను ఎన్టీఆర్ వైద్య సేవలు, ఆయుష్మాన్ భారత్ లబ్ధి దారులకే కేటాయించడం ద్వారా పేదలకు కార్పొ రేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కేవలం రూ.1,400 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అవీ కేంద్ర నిధులేనని గుర్తు చేశారు. ఇప్పుడు రూ.3,000 కోట్లు ఖర్చు చేశామంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ.450%--%500 కోట్లతో రుషి కొండ ప్యాలెస్ నిర్మించినప్పుడు పేదల ఆరోగ్యం ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అదే నిధులతో కనీసం రెండు మెడికల్ కాలేజీలు నిర్మించవచ్చని, కానీ ప్రజలకు ఉపయోగం లేని వైట్ ఎలిఫెంట్‌గా రుషికొండ ప్యాలెస్ మిగిలింద న్నారు. రుషికొండపై రూ.450 కోట్లు ఖర్చయింద ని సాక్షి పత్రికే రాసిందని, ఇప్పుడు రూ.230 కోట్లు అంటుండటం ఎందుకని నిలదీశారు. మిగి లిన డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లిందో చెప్పాలని డిమాండ్ చేశారు.నీ పాలనలోనే 104, 108 సేవలను ప్రైవేటీకరించావని, ఆరోగ్యశ్రీ బకా యిలు పేరుకుపోయినప్పుడు ప్రజల ఆరోగ్యం గుర్తుకు రాలేదా జగన్ రెడ్డి? అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన అమరావతి, పోలవరం, పరిశ్రమలను అక్కసుతో నాశనం చేసి, ఇప్పుడు క్రెడిట్ చోరీపై మాట్లాడే అర్హత నీకు లేదని మండిపడ్డారు. రుషికొండపై చూపిన శ్రద్ధను నర్సీపట్నం మెడికల్ కాలేజీపై చూపి ఉంటే అది ఇప్పటికే పూర్తయ్యేదని అన్నారు.

పీపీపీ విధానంతో 30 ఏళ్లు పట్టే మెడికల్ కాలేజీ లను కేవలం రెండేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉంటే, వాటిని ఎందుకు అడ్డుకుంటున్నావని ప్రశ్నించారు. మీ వాటాదారులకు కమీషన్లు పోతాయనే భయమే దీనికి కారణమా అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమ మే లక్ష్యంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వేగవంతం చేశారని పల్లా తెలిపారు. ఈ విధానంతో రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయని, అందులో 110 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలోనే ఉంటా యని చెప్పారు. రెండేళ్లలోనే కాలేజీలు పూర్తై 2,500 ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. జగన్ విధానంలో ఇదే ఫలితం సాధించాలంటే 15 -- 20 ఏళ్లు పట్టేదన్నారు.పీపీపీ విధానానికి కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు, నేషనల్ మెడికల్ కమిషన్, నీతి ఆయోగ్, హైకోర్టు పూర్తి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. వైద్య విద్య ఖర్చులు విపరీతంగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో పీపీపీ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టంగా చెప్పిం దని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.


## వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబుకు ఆహ్వానం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 19 :** ఈనెల డిసెంబర్ 26వ తేదీన జరగబోయే స్వర్గీయ వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుని గోపాలపట్నం కాపు, తెలగ, బలిజ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం అహర్నిశలు క ృషి చేసిన వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి చేరవేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

డిసెంబర్ 26న గోపాలపట్నంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు, ఆయన జీవితం, సేవలు, ఆశయాలపై ప్రసంగాలు నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అలాగే కాపు, తెలగ, బలిజ సంక్షేమానికి ఆయన చేసిన క ృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ విప్ గణబాబు హాజరు ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూరుస్తుందని, ఆయన పాల్గొనడం ద్వారా యువతకు ప్రేరణ కలుగుతుందని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, అభిమానులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బ్లైండ్ మర్డర్ కేసు ఛేదనలో అనకాపల్లి పోలీసుల అదుతే ప్రతిభ




ఏ.బి.సి.డి అవార్డుతో ఘన సత్కారం

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 19 :**శాస్త్రీయ ఆధారాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ఓ క్లిష్టమైన బ్లైండ్ మర్డర్ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించినందుకు అనకాపల్లి జిల్లా పోలీసులకు ప్రతిష్ఠాత్మక అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ (ఏబిసిడి) అవార్డు లభించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమర్థవంతమైన పర్యవేక్షణ, దిశానిర్దేశంతో ఈ కేసు విజయవంతంగా కొలిక్కి రావడం విశేషంగా నిలిచింది. గత ఆగస్టు 14న సబ్బవరం మండలం బాటాజంగాలపాలెం పరిధిలో గుర్తుతెలియని మహిళ మ ృతదేహం సగం కాలిన స్థితిలో లభించడం సంచలనంగా మారింది. మ ృతురాలి వివరాలు, నిందితుల ఆనవాళ్లు ఏవీ లభించకపోవడంతో ఈ కేసు పూర్తిగా బ్లైండ్ మర్డర్గా నమోదై పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. అయితే పోలీసు బ ృందం వెనుకడుగు వేయకుండా సమన్వయంతో దర్యాప్తును కొనసాగించింది.

దర్యాప్తు సందర్భంగా పోలీసులు దాదాపు 14 వేలుకు పైగా మొబైల్ నంబర్ల టవర్ డంప్ డేటా, 450కు పైగా సీసీటీవీ కెమెరాల ఫుటేజ్, వెయ్యికు పైగా వాహనాల కదలికల సమాచారాన్ని క్షుణ?ంగా విశ్లేషించారు. ఈ క్రమంలో పెట్రోల్ బంక్ వద్ద లభించిన కీలక సీసీటీవీ ద ృశ్యాలు కేసును మలుపు తిప్పాయి. నిందితుడు ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మ ృతురాలు బాంకిల సంతు రెడ్డిగా గుర్తించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె బావ అయిన మురళీధర్ రెడ్డి (ఏ 1), మ ృతురాలి కుమార్తెలు అనుష (ఏ 2), అదితి కలిసి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. నిందితులను అరెస్ట్ చేసి న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్లిష్ట కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన అధికారులకు ఏ.బి.సి.డి అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతలగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పరవాడ ఎస్డీపీఓ వి. విషు? స్వరూప్, సబ్బవరం, ఇన్స్పెక్టర్ జి.రామచంద్రరావు, సబ్బవరం ఎస్సై పి.సింహాచలం, మునగపాక ఎస్సై పి. ప్రసాదరావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ టి.రమేష్

లను ప్రకటించారు. పోలీసుల వ ృత్తిపరమైన నిబద్ధత, సాంకేతిక చాకచక్యం, బ ృందపనితనాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించగా, ఉన్నతాధికారులు మరియు ప్రజలు కూడా అనకాపల్లి జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసించారు.

## అనారోగ్య సమయంలో అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

- ఎమ్మెల్యే గన్నబాబు చేతుల మీదగా చెక్కు పంపిణీ




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 19 :** "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడి అర్థాన్ని నిజ జీవితంలో అనుభవించినప్పుడే దాని విలువ తెలుస్తుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమైన కుటుంబాలు, సుస్థిరమైన సమాజం, సమగ్ర అభివ ృద్ధి సాధ్యమవుతాయి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనిషి ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించగలుగుతాడు. అయితే కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే, ఆ బాధ ఒక్కరికి మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని కలచివేస్తుంది. అలాంటి కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. కుటుంబానికి పెద్దకొడుకులా ఉంటామని ఇచ్చిన హామీని నిజం చేస్తూ, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.7,02,919 (ఏడు లక్షల రెండు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు)లను మంజూరు చేయడం జరిగింది.

ఈ సహాయాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా బాధితుడు నూనెల ప్రవీణ్ కుమార్ కేరాఫ్ నూనెల క ృష?కు చెక్కు రూపంలో అందజేశారు. ఈ ఆర్థిక సహాయం అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి గొప్ప ఊరటనిచ్చిందని కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎలమంచిలి ప్రసాద్, అలాగే ఇతర ముఖ్య నాయకులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ఇదే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని స్థానికులు ప్రశంసించారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత బలపరుస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# ప్లాస్టిక్ నిషేధంపై పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీను వినూత్న ప్రచారం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 19 :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జీవీఎంసీ 92వ వార్డు పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు చేపట్టిన వినూత్న ప్రచారం అందరి ప్రశంసలను అందుకుంది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోన్-8 జోనల్ కమిషనర్ శంకర్రావు, అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ అప్పలనాయుడు ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు, వర్తకులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు స్వయంగా మైక్, మెఘాఫోన్ ఏర్పాటు చేసుకొని విధుల నిమిత్తం వార్డులోకి వచ్చిన బాబ్‌క్యాట్ వాహనంపై నుంచి బీఆర్‌టీఎస్ రోడ్లు, ప్రధాన వీధులు, సందుల్లో ప్రయాణిస్తూ ప్రజలను ఉద్దేశించి వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించడంతో పాటు, గుడ్డ సంచులు, కాగిత సంచులు వంటి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కాలువలు , జంతువులకు ప్రమాదాలు, నేల కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వర్తకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిలిపివేసి ప్రత్యామ్నాయ సంచులను వినియోగించాలని కోరారు.

సొంత చొరవతో, సేవాభావంతో చేపట్టిన ఈ అవగాహనా కార్యక్రమానికి స్థానిక ప్రజలు, అధికారులు, సహచరులు హర్షం వ్యక్తం చేశారు. ఒక పారిశుధ్య కార్మికుడు సమాజ హితాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఇంత చురుకుగా స్పందించడం ఆదర్శనీయమని పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో మరింత చైతన్యం పెరిగిందని అధికారులు పేర్కొన్నారు.



# విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల లో మానవ -యంత్ర సమన్వయం పై సదస్సు




★ ఇండస్ట్రీ 5.0 దిశ అడుగులు

**కూరమన్నపాలెం :పెన్ పవర్ ,డిసెంబర్ 19** విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇనార్మేషన్ టెక్నాలజీ ఆటానమస్, దువ్వాడలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రీ 5.0 కోసం సి పి ఎస్ ,ఎ ఐ మరియు మానవ మేధస్సు సమ్మేళనం ద్వారా మానవ - యంత్ర భవిష్యత్తు నిర్మాణం అనే అంశంపై అతిధి లెక్చర్ చే విజయవంతంగా నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి ఎ ఐ సి టి ఈ స్పాన్సర్‌గా వ్యవహరించగా, ఐ ఈ ఈ ఈ పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ స్టూడెంట్ బ్రాంచ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ సొసైటీ మరియు ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ల సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఈవెంట్ కోఆర్డినేటర్ డా. చందు నాయక్ సమన్వయం చేయగా, ఈ ఈ ఈ విభాగాధిపతి డా. పుడి శేఖర్ మార్గదర్శకత్వం లో నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి డా. పూరే?ందు సిన్హా, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, మణిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మాహీ బెంగళూరు, మాజీ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ లీడర్ – టాటా సన్స్, ప్రధాన అతిథిగా హాజరై రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

అతిథి ఉపన్యాసాన్ని డా. పూరే?ందు సిన్హా, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, మణిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మాహీ బెంగళూరు, మాజీ టెక్నాలజీ  ఇన్నోవేషన్ లీడర్ – టాటా సన్స్ అందించారు. ఇండస్ట్రీ 4.0 నుండి ఇండస్ట్రీ 5.0కి మార్పు గురించి వివరిస్తూ, సైబర్ – ఫిజికల్ సిస్టమ్స్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మానవ మేధస్సు సమ్మేళనం ఎంత కీలకమో వివరించారు.

ఉపన్యాసంలో డా. సిన్హా, మానవ కేంద్రిత, స్థిరమైన మరియు సహనశీల పారిశ్రామిక వ్యవస్థల రూపకల్పనలో ఇంజినీర్ల పాత్రను వివరించారు. మానవులు%--%బుద్ధిమంతమైన యంత్రాల మధ్య సహకారం, నైతిక ఎ ఐ వినియోగం, భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాల అభివ ృద్ధి అవసరమని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతలు, ఇన్నోవేషన్ పర్యావరణం మరియు వాస్తవ పారిశ్రామిక అనువర్తనాలపై విలువైన అవగాహనను అందించింది.

ఈ సందరరేగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ మాట్లాడుతూ, ఇలాంటి అతిథి ఉపన్యాసాలు విద్యా%--%పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇండస్ట్రీ 5.0 యుగంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు నైతిక విలువలు, ఇన్నోవేషన్ అవసరమని ఆయన పేర్కొని, విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందరరేగా రెక్టర్ డా. వి. మధుసూదన రావు తన ప్రసంగంలో, బహుశాఖా అధ్యయనం మరియు పరిశ్రమలతో భాగస్వామ్యమే సంస్థ ద ృష్టికోణమని పేర్కొన్నారు. సి పి ఎస్ ,ఎ ఐ మరియు మానవ మేధస్సు సమ్మేళనం ఇంజినీరింగ్ విద్యను కొత్త దిశలో తీసుకెళు ్తుందని తెలిపారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు పరిశోధన, ఇన్నోవేషన్, నైపుణ్యాభివ ృద్ధిలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పర చర్చలు కార్యక్రమాన్ని మరింత సారవంతంగా మార్చి, భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకునేలా ప్రేరేపించాయి.

ఈ సందరరేగా ప్రిన్సిపాల్, రెక్టర్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు డా. పూరే?ందు సిన్హాకు హ ృదయపూర్వక


# వృద్ధ దంపతులకు ఆసరా,,

★ సామాజిక బాధ్యతలో భాగంగా బియ్యం నిత్యవసరాలు అందజేసిన:టిడిపి నాయకులు కాకి గంగరాజు



**విశాఖ తూర్పు,పెన్ పవర్ డిసెంబర్ 19,** సామాజిక బాధ్యతలో భాగంగా ఏళ్ల తరబడి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరోనా కష్ట కాలంలో సేవ ద ృక్పథంతో నిర్విరామంగా ప్రజల ఆకలిని తీర్చిన 11 వ వార్డు టిడిపి కాకి గంగరాజు (కేటరింగ్ రాజు) సేవలతో స్తానిక ప్రజల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇదే క్రమంలో 11వ వార్డు పార్వతీ నగర్ లో ఉంటున్న వ ృద్ధాప దంపతుల పరిస్థితులను గమనించిన ఆయన వసంత నిధుల నుండి శుక్రవారం 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను వారికి అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు,స్థానిక నాయకురాలు మజ్జిలక్ష్మి, కనకల గురునాథ్,సింహాద్రి శేఖర్,రంగాల మంగరాజు,కొల్లి ఎర్రాజీరావు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడును కలిసిన ఉమ్మడి కూటమి నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో మారుమూల ప్రాంతాల పాఠశాలలను పరిశీలించేందుకు వచ్చిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడును మండలానికి చెందిన ఉమ్మడి కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఉమ్మడి కూటమిలోని జనసేన అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, బీజేపీ నాయకుడు కె. పాల్ తదితరులు ఎమ్మెల్సీతో మండలానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. మండలంలో అభివ ృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలను పరిశీలించేందుకు స్వయంగా రావడం, అలాగే విద్యార్థినీ-విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని నాయకులు ఈ సందరరేగా ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడుకు తెలిపారు.

# గోపాలపట్నంలో జోన్ 8 అసిస్టెంట్ మెడికల్ అధికారి ఆకస్మిక తనిఖీలు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 19 :** జివిఎంసీ జోన్ 8, 92వ వార్డు పరిధిలోని అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ అప్పలనాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందరరేగా పారిశుధ్య కార్మికులు విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని ముఖసంబంధిత ఎండీఎఫ్ఆర్ఎస్, ఫేస్ అటెండెన్స్ ద్వారా పరిశీలించారు. వార్డులోని పారిశుధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి సారించిన ఆయన, రోడ్లు, వీధులు, కాలువలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే క్లాప్ వాహనాల ద్వారా డోర్ టు డోర్ చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మంచి పేరు తెచ్చుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డాక్టర్ అప్పలనాయుడు హెచ్చరించారు. ఈ విషయంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ సూపర్వైజర్లు ప్రత్యేక బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పారిశు ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీల వల్ల కార్మికుల్లో బాధ్యత పెరిగి, పారిశుధ్య పనుల నాణ్యత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్ర రాజకీయాల్లో చెరగని ముద్ర

★ ద్రోణంరాజు సత్యనారాయణకు కాంగ్రెస్ ఘన నివాళులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 19 :**ఉత్తరాంధ్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 93 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నివాళులర్పించారు. విశాఖ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రియాం క దండి నాయకత్వంలో సిరిపురం జంక్షన్‌లోని ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహానికి పూల మాల వేసి, త్రివర్ణ కండువా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రియాంక దండి మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర రాజకీయాల్లో స్వర్గీ య ద్రోణంరాజు సత్యనారాయణ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. వుడా చైర్మన్‌గా,ఎం.పీగా ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని, విశాఖలో ఎంవీపీ కాలనీ వంటి ప్రతిష్టాత్మక కాలనీ ఆయన హయాంలోనే రూపుదిద్దుకుంద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉ న్న సమయంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి, కార్యకర్తలకు అండగా ఉండటమే కాకుండా, పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఆయ న పాత్ర కీలకమైందన్నారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహిత మైన, ఇష్టమైన నాయకుడిగా ద్రోణంరాజు సత్యనారాయణ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు కాండవ గాయత్రి, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కేవీ సూర్యనారాయణ, డా. విజయ్ చంద్ర, వార్డు అధ్యక్షులు వేమూరి సురేష్, భోగ వరపు శ్రీనివాస్, ఈగల మోహన్ సాయి, సీని యర్ నాయకులు కస్తూరి వెంకటరావు, సోడా దశి సుధాకర్, ముక్క రాము నాయుడు తదిత రులు పాల్గొని ద్రోణంరాజు సత్యనారాయణకు ఘనంగా నివాళు లర్పించారు.

# జగన్మోహన్ రెడ్డి 54వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

★ వైసిపి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,డిసెంబర్ 19:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 54వ పుట్టినరోజు వేడుకలను ఈ నెల 21వ తేదీన గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని జీకే వీధి మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విస్తృతంగా పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో జీకే వీధి మండలం నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అన్ని పంచాయితీల పార్టీ అధ్యక్షులు, అలాగే రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయితీ స్థాయిల్లోని అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొని పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పచ్చని భూగోళం కోసం గ్రీన్ క్లైమేట్ టీం కృషి



★ పచ్చదనం కోసం 10 లక్షల సీడ్ బాల్స్
★ 30 వేల మందికి 30 లక్షల నారు మొక్కలు పంపిణీ
★ 2025లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నిర్వహించిన సేవలు

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 19:**పచ్చని భూగోళం కోసం హరిత శీతోష్ణస్థితి బృందం కృషి చేస్తోంది. 2025 లో పచ్చదనం కోసం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో చేసిన కృషి అనిర్వచనీయం. విభిన్న రకాల జీవుల కోసం ఆహారాన్ని అందించేందుకు, పక్షులు గూళ్ళు పెట్టుకునేందుకు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలకు చెందిన విత్తనాలు, చిరుధాన్యాలు, విభిన్న రకాల వరి విత్తనాలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు జాతి విత్తనాలతో చేసిన 10 లక్షల సీడ్ బాల్స్ విభిన్న విద్యాసంస్థల్లో విద్యార్థులతో తయారు చేయించడం జరిగింది. ఆ విత్తన బంతులు విద్యార్థులతో విభిన్న ప్రాంతాలలో కొండల మీద, సముద్ర తీరంలొ చల్లించటం జరిగింది. జివిఎంసి, మిషన్ గ్రీన్ భీమిలితో కలిసి గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం అందజేసిన 300 కిలోల అడవి జాతి విత్తనాలు, గ్రీన్ క్లైమేట్ టీం సేకరించిన 80 కిలోల విత్తనాలు డ్రోన్ తో భీమిలి కొండల మీద చల్లడం జరిగింది. వి ఎం ఆర్ డిఎ , సిఫా తో కలిసి కైలాసగిరి మీద 25 వేల సీడ్ బాల్స్ చల్లడం జరిగింది. విద్యా సంస్థల లో పూలు, పండ్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటించింది గ్రీన్ క్లైమేట్ టీం.

60 వేల పండ్ల జాతి మొక్కలు ఈ ఏడాది నాటించడం జరిగింది. ప్రధానంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విభిన్న వ్యక్తులు అందజేసిన పండ్ల జాతి మొక్కలు, 5 వేల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, రైతులు, ఆదివాసీలు, ఆదిమ ఆదివాసీల పొలాల్లోనూ, కొండలమీద నాటించింది. విద్యా సంస్థల లో పూలు, పండ్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటించింది.

హరిత యోగాలో భాగంగా ఎపి పిసిబి సహకారం తో వెయ్యి పండ్ల జాతి, ఔషధ మొక్కలు నాటడం జరిగింది. పండుగల ఆధారంగా చెట్లు నాటించడం అనే ఆచారాన్ని తిరిగి అమలు చేయడం కోసం గ్రీన్ క్లైమేట్ టీం చాలా కాలంగా కృషి చేస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది విజయదశమికి వెయ్యి జమ్మి చెట్టు మొకలు నాటించడం జరిగింది. కార్తీక మాసం లో ఉసిరి, మారేడు చెట్ల మొక్కలు పెంచే వారికి ఇచ్చి నాటించింది.

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి 30 లక్షల మేర తెలుపు, నలుపు, ఆకుపచ్చ వంగ, టమాటా, పచ్చిమిర్చి, బంతి దేశీయ నారు మొక్కలు ఇంటి వద్ద, ఇంటి మీద పంటలు పండించే 30 వేల మంది మిద్దె తోటల పెంపకం దారులకు పంపిణీ చేశారు. 80 రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు పంపిణీ చేసింది.

వందల ఏళ్ల నాటి వృక్షాలను కాపాడుకుందాం అని నినదిస్తూ రాఖీ పౌర్ణమికి ముందుగా నెల రోజుల పాటు దేశీయ విత్తనాలతో విద్యార్థులు, విద్యాసంస్థలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఎస్ ఆర్ యు జి వి ఎం సి తో కలిసి 100 వృక్షాలకు పెద్ద పెద్ద రాఖీలు కట్టించడం జరిగింది. అలాగే అనేక సంస్థలు, విభిన్న మహిళా సంఘాలతో వపర్యావరణ హితంగా దేశీయ విత్తనాల తొ నక్షత్రం ఆధారంగా ఉచితంగా రాఖీలు తయారు చేయడం సంస్థ నిర్వహించింది.

సిఫా సంస్థ తో కలిసి అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లొ దేశీయ విత్తనాల గ్రామాలు ఏర్పాటు కు కృషి చేస్తోంది. 30 విద్యా సంస్థల లో పత్రి విత్తనాలతో మట్టి వినాయక ప్రతిమలను తయారీ, పంపిణి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తో కలిసి నిర్వహించడం జరిగింది. అలాగే విజయవాడ కలెక్టర్ లక్ష్మి షాతో కలిసి అధికారులతో 20 అచ్చులతో వినాయక ప్రతిమలను తయారీ చేయడానికి సహకారం అందించింది.

50 వేలు ధాన్యం కంకులు కుచ్చులు ఈ ఏడాది పంపిణీ చేయడమే కాక అయిదు వేల మంది విద్యార్థులకు కుచ్చులు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు. 10 వేలు పిచ్చుక గూళ్ళు ఏర్పాటు చేసింది. అంతరిస్తున్న రైతు నేస్తాలు పరిరక్షణకు 40 వేల మట్టి మూకుళ్ళతో పక్షులకు, చిరు జీవుల కూ నీటి కోసం ఏర్పాటు చేసింది. కోరమాండల్ ఫెర్టలైజర్స్ వారు అందజేసిన 8 వేల గుడ్డ సంచులు పంపిణీ చేశారు. విద్యార్థులతో వరి నాట్లు వేయటం జరిగింది.

స్వచ్ఛతా హి సేవ, స్వచ్ఛ భారత్, ఎన్విరాన్మెంటల్ డేస్ , ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు ప్రచారం విస్తృతంగా నిర్వహించింది. ఇంటి వ్యర్థాల కోసం మూడు బిన్ ల పద్ధతి , దోమల నిర్మూలన కోసం జివిఎంసి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అంటూ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ సి సి క్యాంపులు,

ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ లలో పర్యావరణ హితంగా జీవించాలి అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొ అభినందనలు పొందిన సంస్థ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.

మిద్దె తోటల పెంపకం దారులతో విశాఖపట్నం మహా నగరంలో ఏరువాక పున్నమి నిర్వహించింది.

# కానిస్టేబుల్ ఉద్యోగ సాధనలో ప్రతిభ చూపిన వారిని అభినందించిన మన్యపుత్ర యువజన సంఘం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:** జీకే వీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన పాంగి సత్యనారాయణ (సివిల్) మరియు దుచ్చెరపాలెం గ్రామానికి చెందిన గుంట కృష్ణ కిషోర్ కానిస్టేబుల్ సివిల్ ఉద్యోగాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం రింతాడ ప్రభుత్వ పాఠశాలలో మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పలరాజు, మన్యపుత్ర యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. సత్యనారాయణ తల్లి ముక్త, వదిన శ్రీదేవి, కృష్ణ కిషోర్ తండ్రి గోవర్ధన్, తల్లి కలిమణి తదితరులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించారు. స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మాట్లాడుతూ, “తమ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగం పొందడం ఎంతో సంతోషకరంగా ఉంది. వారు ఉద్యోగ రీత్యా ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నాం” అని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ “సత్యనారాయణ చిన్నతనంలోనే తండ్రి మరణంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, తల్లి, వదినకు సహాయం చేస్తూ, దూరవిద్యలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మూడవ సంవత్సరం పూర్తి చేశారు. కృష్ణ కిషోర్ కూడా తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తూ, వారపు చెప్పుల దుకాణం మరియు టైలరింగ్ ద్వారా జీవనోపాధి పొందుతూ, తన సమయాన్ని వినియోగించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ఈ యువకులు నేటి యువతకు స్ఫూర్తిదాయకం” అన్నారు. కార్యక్రమంలో మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు సోమేశ్ కుమార్, సంఘ కార్యదర్శి రాజేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, సంఘ సభ్యులు శ్రీను, చంద్రశేఖర్, గ్రామ పెద్దలు రాజేశ్వరి, ఉద్యోగం సాధించిన వారి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సేవలు పారదర్శకంగా - టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ

★ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 19:**జీవీఎంసీ 13 వ వార్డు పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన డిజిటల్ కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లలను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చేతల్లులకు అందిస్తున్న సేవల వివరములను సకాలంలో యాప్ లో నమోదు చేసి ప్రభుత్వ పథకాలు అర్హులకు వేగంగా చేరేందుకు ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడతాయని,పోషణ ఆరోగ్యం హాజరు వివరాలు నమోదు డిజిటల్ విధానంలో జరగడం ద్వారా నాణ్యత మరింత మెరుగుపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను,బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కనకల శ్రీను, యలమిల్లి రామకృష్ణ,మాధవ్ సాహు తదితరులు పాల్గొన్నారు.


# దామనపల్లి యువకుడు సివిల్ కానిస్టేబుల్‌గా ఎన్నిక- ఘనంగా సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ, పెండ్లిమామిడి వీధి నుంచి కుందరి బాలరాజు, సోములమ్మ కుమారుడు కుందరి సోమశేఖర్ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎన్నికై ఆర్డర్ కాఫీతో స్వగృహానికి చేరుకోవడంతో స్థానిక సర్పంచ్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత అభిమానులు పాల్గొన్నారు. సర్పంచ్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, “చదువు ఒక్కటే పేదరికాన్ని దూరం చేయగల ఏకైక మార్గం. కుందరి సోమశేఖర్ పేదరికం, ఇంట్లో సమస్యలను మర్చిపోయి, చదువుతో అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం. యువతకు ఇది పెద్ద ఆదర్శం. ప్రతి యువకుడు ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలను సాధించేందుకు కృషి చేయాలి” అని పేర్కొన్నారు. గతంలో గిరిజన ప్రాంతంలో పోలీస్ ఉద్యోగాలు పొందడం భయపెట్టేవి అని, కానీ ఈ మధ్య సివిల్ కానిస్టేబుల్ పోస్టులలో అనేక గిరిజనులు ఎన్నిక కావడం ఎంతో శుభ సాంకేతికమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సాబు కె. నాగరాజు, యువత మోహన్, చంద్రబాబు నాయుడు, సత్యనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌడుపల్లి గ్రామపంచాయతీని విభజన గ్రామసభకు జన స్పందన కరవు

★ చౌడుపల్లిలో వాయిదా పడిన సమావేశం



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 19 :-** చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామపంచాయతీని రెండు విడత గ్రామ పంచాయతీలుగా విభజించే గ్రామసభను గురువారం సర్పంచ్ గెమ్మెల లలిత ఆధ్వర్యంలో నిర్వహించగా, అత్యల్ప హాజరు కారణంగా వాయిదా పడింది. గ్రామసభలో కేవలం కొంతమంది వార్డు సభ్యులు మరియు ఓటర్లు మాత్రమే హాజరయ్యారు, కనీస అవసరమైన 50% హాజరు నిబంధనను తీరలేదని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి తెలిపారు. వార్డు సభ్యులు సరిపడ హాజరు కానందున అదే విదంగా విభజన కోసం అవసరమైన ఓటర్లు అందుబాటులోలేదు. చౌడుపల్లి గ్రామపంచాయతీని విభజించే ప్రక్రియ తదుపరి అధికారిక ప్రకటన వరకు వాయిదా ఉంటుందని అధికారులు తెలిపారు. సర్పంచ్ పంచాయతీ సెక్రటరీకి చింతపల్లి ఎంపీడీఓ కి వినతిపత్రం సమర్పించి, కొత్త తేదీని ప్రకటించి గ్రామసభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంతల శ్రీను, వంతల చైతన్య, ఈ చిన్నారావు, బుజ్జి బాబు, త్రినాధ్ మరియు స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ 93వ జయంతి

**నివాళులర్పించిన విశాఖజిల్లా వైసిపి ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి**



**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 19 :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అజాతశత్రువుగా చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 93వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి గవర నాయుడు మాట్లాడుతూ స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు.

నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్మిన మిత్రుల కోసం చివరి శ్వాస వరకు స్నేహధర్మాన్ని విడువని మహనీయుడిగా ఆయన గుర్తుండిపోతారని అన్నారు. రాజకీయాల్లో అరుదైన లక్షణమైన సర్వసమ్మత నాయకత్వం ఆయన సొంతమని, అందుకే అన్ని వర్గాల ప్రజల గౌరవాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పరిపాలనా దక్షతకు నిర్వచనంగా నిలిచిన ద్రోణంరాజు సత్యనారాయణ రాజధర్మాన్ని అత్యంత నిబద్ధతతో పాటించిన రాజర్షని గవర నాయుడు అభివర్ణించారు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన వేసిన స్వర్ణ చతుర్భుజి మార్గంలో నేటి తరం నాయకత్వం ప్రయాణిస్తోందని తెలిపారు.

విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఆయన అందించిన సేవలు మరువలేనివని, ప్రజాహితమే పరమావధిగా పనిచేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ద్రోణంరాజు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆశయాలు, ఆదర్శాలు నేటి రాజకీయ నాయకులకు మార్గదర్శకమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర జిల్లాల అనుబంధ సంఘాలలో పలువురి స్థానం



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 19:**వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.ఆదేశాలు మేరకు వైసిపి పార్టీ రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాలలో 13 వార్డు నుండి జిల్లా మహిళా కార్యదర్శిగా జానకి దేవి ని, నియోజవర్గ మహిళా కార్యదర్శిగా పుణ్యవతి,లను, నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం త్వరలో జారీ చేశారు.శుక్రవారం 13వ వార్డు వైఎస్ఆర్సిపి కార్యాలయం లో వార్డ్ అధ్యక్షులు సత్యాల వెంకట్. వారిని శాలువాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు సత్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యల సాగరిక,సుక్కి సురేష్ ,ప్రసంగి వాసు,ఎల్ పి నాయుడు.శీను,బంగారు రాజు,బేగం,తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించాలి

**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 19:** 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు, ప్రజల సహకారంతో పోలియో కేంద్రాలకు ఆదివారం తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని అన్నారు. అదేవిధంగా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఉల్లాసవంతమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందడానికి ధ్యానం ముఖ్యమని అన్నారు. ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని కామయ్యపాలెంలో ధ్యాన




కార్యక్రమం కి ప్రజలందరూ హాజరై సద్వినియోగం చేసుకొని తమ మానసిక ఆరోగ్యాన్ని, మెరుగుపరుచుకోవాలని కోరారు.

# వెదురు ఉత్పత్తుల ద్వారా ఆర్థిక అభివృద్ధి



**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 19** :ఏజెన్సీలో వెదురుతో తయారుచేసిన ఉత్పత్తుల అభివ ృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మండలం సూర్లవాడ గ్రామంలో గిరిజనులు తయారుచేసిన వెదురు పరికరాలకు సంబంధించిన సమావేశమునకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందరేగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులు తయారుచేసిన వెదురు పరికరాలు మైదాన ప్రాంతంలో వెలుగు ద్వారా కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ ప్రాంతంలోని గిరిజనులకు వెదురు పరికరాలు తయారు చేసే విధంగా అవసరాన్ని బట్టి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో వెదురు పరికరాలు ఎంతమంది తయారు చేయుచున్నది తయారుచేసిన పరికరాలు మార్కెట్కు ఏ విధంగా తరలించుచున్నది ఆయన ఆరా తీశారు.వెదురు ద్వారా తయారుచేసిన పరికరాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట వెలుగు ఏపీ డి దేగలయ్య,ఎపిఎం. జి.కిషోర్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక స్వావలంబన: కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**మహిళలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంగా సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా జీకేవీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్లో సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ ఆధ్వర్యంలో మహిళల కోసం కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ సెకండ్ కమాండెంట్ మహేంద్ర హెగ్గే ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, “గ్రామాల్లో చాలా మంది మహిళలకు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో, కుట్టుమిషన్ శిక్షణ వారికి ఆర్థికంగా స్వావలంబనం సాధించడంలో ఎంతో ఉపయోగపడుతుంది. శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఒక కుట్టుమిషన్ అందజేస్తాము. అందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం, వీరు కావాలంటే మరికొందరికి శిక్షణ కూడా ఇవ్వవచ్చు” అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పి. దురో మాట్లాడుతూ, సీఆర్పీఎఫ్ సిబ్బంది గిరిజన గ్రామాల్లో సివిక్ యాక్షన్ కార్యక్రమాల నిర్వహణకు అభినందనాలు తెలియజేశారు. అలాగే సీలేరు యువత కోసం కంప్యూటర్ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయాలని సెకండ్ కమాండెంట్‌కు



సూచించారు, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. కుట్టుమిషన్ శిక్షణలో సేలెరు, దుప్పులవాడ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల నుంచి 22 మంది మహిళలు పాల్గొన్నారు. స్థానిక మహిళా టైలర్ డి. కలావతి శిక్షణ అందించారు. కార్యక్రమంలో హెూమియో వైద్యాధికారి శృజనారాయ్, సీలేరు పీహెచ్సి హెల్త్ సూపర్ వైజర్ త్రినాథ్, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్కీ పాఠశాలలో సందర్శించిన జవహర్ బాల భవన్ డైరెక్టర్.



**అరకులోయ పెన్ పవర్ 19:**అరకులోయ మండలం బస్కి గ్రామపంచాయతీ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం జవహర్ బాల భవన్ రాష్ట్ర డైరెక్టర్ వై.రాఘవ రెడ్డి పాఠశాలలో సందర్శించి పరిశీలించారు.రాష్ట్రంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసుకొని, రాష్ట్ర స్థాయిలో పాఠశాలను ఎంపికలో భాగంగా అరకులోయ బస్కీ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఆయన సందర్శించారని పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.బస్కీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు 100 రోజుల పాఠ్యప్రాణాలిక తయారీ విధానం,ఎఫ్.ఎల్. ఎన్. ప్రణాళికలు పై ఆయన సమీక్షించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా అందించుటకు నాణ్యత ప్రమాణాలు పాటించడం, ప్రభుత్వం అందిస్తున్న సాంకేతికత టెక్నాలజీ ఉపయోగించాలన్నారు, విద్యా బోధనలు మెరుగు పరుచుట 10 తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచుటకు చేపట్టవలసిన చర్యలపై జవహర్ బాల భవన్ రాష్ట్ర డైరెక్టర్ వై.రాఘవ రెడ్డి పాఠశాల యాజమాన్యనికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సి. ఎం. ఓ.జ్ఞానప్రకాష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నారాయణ,మండల విద్యాశాఖ అధికారి త్రినాథ్ రావు, సి అర్ పి పద్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడుమూరులో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 19:**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో జడుమూరు గ్రామంలో ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు.గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కళాశాల సౌజన్యంతో నిర్వహించే ఈ శిబిరంలో సాధారణ జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలకు నిపుణ వైద్యులు ఉచిత పరీక్షలు మరియు అవసరమైన చికిత్స అందిస్తారు. తీవ్ర పరిస్థితిలో ఉన్న రోగులను విశాఖపట్టణానికి తరలించి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.వైద్య శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సమితి పరిధిలోని గ్రామాలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఈ సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థుల పతకాల పంట



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 19:**బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాల లో ఈ నెల 16, 17 మరియు 18 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్–2025 లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు 10 బంగారు, 6 రజతం 6 కాంస్యము పతకాలతో మొత్తం 22 పథకాలు సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జి అవినాష్ కు అథ్లెటిక్స్ విభాగంలో ఇండివిద్యువల్ ఛాంపియన్షిప్ మరియు పురుషుల విభాగంలో ఆదిత్య పాలిటెక్నిక్ కు అథ్లెటిక్స్ ఓవర్ ఆల్ ఛాంపియన్షిప్ సాధించారు అని తెలియజేశారు. దీనితో పాటు గేమ్స్ విభాగంలో కబడ్డీ విజేతలుగా, మహిళల వాలీబాల్ లో ద్వితీయ స్థానం, చెస్ ద్వితీయ స్థానం, మహిళా బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానం, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ త ృతీయ స్థానం, పురుషుల బ్యాడ్మింటన్ త ృతీయ స్థానం సాధించినట్లు తెలియజేశారు. ఆదిత్య పాలిటెక్నిక్ ఫిజికల్ డైరెక్టర్ చిట్టూరి మురళీమోహన్, కె శేఖర్ రెడ్డి లను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రొ చాన్సలర్ డా . యం శ్రీనివాస రెడ్డి, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ టి వి ఎస్ కుమార్, డీన్ ఎ వి మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్ మరియు వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏవీకే చైతన్య తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21 తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో సీతానగరం మండలంలో ఐదు సంవత్సరల లోపు ఉన్న5863 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని దీని పై మండలంలో అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేయడానికి మొత్తం 37 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందనిఈ కార్యక్రమంలో 162 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొంటున్నారని ఆదివారం నాడు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.

## ఉపాధి హామీ పేరు మార్పు చేయడంపై కాంగ్రెస్ నాయకులు నిరసన



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు19 :**మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై అంబాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసారు. శుక్రవారం ఉదయం అంబాజీపేట లో మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 99 మంది విపక్ష ఎం.పి లు ఈ పథకం పేరు మార్పు పై అర్ధరాత్రి వరకు చర్చించినా మూజువాణి ఓటుతో బిల్లు ను పాస్ చేసుకున్న మ బీజేపీ ప్రభుత్వం అని నన్నారు. 20 సంవత్సరాలు క్రితం యుపిఏ ప్రభుత్వం పేదల అభ్యున్నతిని కోసం మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెడితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఆ పథకాన్ని త ృంగలో తొక్కి పేరు మార్చి వికసిత్ భారత్ గేరంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజివికా మిషన్ (జి రామ్ జి )గా మార్చి గాంధీని మరోసారి బీజేపీ ప్రభుత్వం హత్య చేసింది అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ హయాంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేసేదని కానీ ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రాలు నిధులు కేటాంచాలని చట్టాన్ని తీసుకురావడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండకుండా దోపిడీ దారులకు, కార్పొరేట్ వ్యక్తులు కు అండగా ఉంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మాచవరపు శివన్నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెల్లి వెంకటరమణ, మూలపర్తి మెహనరావు, మహమ్మద్ ఇస్మాయల్, అదుర్తి నారాయణ మూర్తి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21న రంపచోడవరంలో మెగా మెడికల్ క్యాంపు

**ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ డీజీపీ రాజేంద్ర కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**

ఈ నెల 21వ తేదీ ఆదివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంపచోడవరం వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్)లో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి, రిటైర్డ్ డీజీపీ రాజేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దేవి హాజరవుతారని తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మెడికల్ క్యాంపులో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ (హార్ట్ చెకప్, బీపీ, శ్వాస సమస్యలు), నెఫ్రాలజీ (కిడ్నీ పనితీరు పరీక్షలు, ఇనెక్షన్లు), ఆర్థోపెడిక్స్ (ఎముకలు, కీళ్ల, నడుము, మెడ నొప్పులు, ఫ్రాక్చర్లు), యూరాలజీ (మూత్ర, రాళ్ల సమస్యలు), ఆంకాలజీ (నోటి, బ్రెస్ట్, గరాశేయ క్యాన్సర్ (స్క్రీనింగ్), డెర్మటాలజీ (చర్మ వ్యాధులు), పల్మనాలజీ (ఆస్తమా, ఊపిరితిత్తుల పరీక్షలు), ఈఎన్టీ (చెవి, ముక్కు, గొంతు సమస్యలు), దంత వైద్యం, మహిళల వైద్యం (గర్భిణీ పరీక్షలు, హార్మోన్ సమస్యలు), పిల్లల వైద్యం (చెకప్, టీకాలపై అవగాహన)



వంటి విభాగాల్లో నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జీఎస్ఎల్ %డ% జీఎస్ఆర్ ఆసుపత్రుల సహకారంతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సేవలందించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల వ్యాధులు, దీరకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మెగా మెడికల్ క్యాంపుకు హాజరయ్యే వారికి భోజన, త్రాగునీరు వంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు, నిర్వాహకులు సమగ్రంగా పరిశీలించినట్లు వారు వెల్లడించారు.

## ధనుర్మాస శుక్రవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 19:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందరరేగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం శుక్రవారానికి ఉన్న విశేషతను పురస్కరించుకుని తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందరరేగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి ధూప సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి సేవలు అందించగా, భక్తులు దీపారాధనలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ధూప సేవ అనంతరం స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శ్రీ గోదా అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. అమ్మవారిని పల్లకీలో ఆలయ మాడ వీధులో ఊరేగించగా, మహిళలు మంగళహారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. హారతి, భజనలు, నామస్మరణల మధ్య గ్రామోత్సవం ఆధ్యాత్మిక



వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేసింది.

ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు నిర్వహించగా, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి దర్శనంతో పాటు గోదా అమ్మవారి ఆశీస్సులు పొందారు. ధనుర్మాస పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

## యూటీఎఫ్ నాలుగవ నూతన కౌన్సిల్ సమావేశం



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 19:**ఈ నెల 21 వ తేదీన యూటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నాలుగవ నూతన కౌన్సిల్ సమావేశం తాళ్ళపూడి మండలం బల్లిపాడులోని కాకర్ల కళ్యాణ మండపంలో జరుగుతున్నదని ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరూ హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్ కోరారు. అలాగే

ప్రభుత్వం వెంటనే సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు బి.శంకర్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులకు సెలవుల సమస్యను పరిష్కరించాలని, పదవ తరగతి కార్యాచరణ ప్రణాళికలో ఆదివారాలు, పండగ సెలవులు మినహాయించాలని, 2025 బదిలీలలో రిలీవ్ కాని వారిని రిలీవ్ చేయాలని కోరారు. ఆర్థిక బకాయిలను చెల్లించాలని, జీవో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ మెంబెర్ ఎం.రవి, ప్రధాన కార్యదర్శి టి.క్రాంతికుమార్, కోశాధికారి టి.వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.విజయబాబు, సిహెచ్.శ్రీనివాస్, ఎఫ్.డబ్ల్యూ.ఎస్ సెక్రటరీ డి రాము తదితరులు పాల్గొన్నారు.

## వరికుప్పకు నిప్పు పెట్టిన దుండగులు



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికి అందే సమయంలో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి వరికుప్పకు నిప్పు పెట్టారని మండల టిడిపి అధ్యక్షులు పొత్తూరు కాంతారెడ్డి తెలిపారు.

ఈయన తెలిపిన వివరాల ప్రకారం చవిటి దిబ్బల గ్రామానికి చెందిన జర్తా సోమరాజు దేవర మాడుగుల గ్రామానికి చెందిన పొలంలో రెండు ఎకరాల వరి పంట వేశారని అన్నారు. పంట కోసి కుప్ప వేసారని తెలిపారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి కుప్పకు నిప్పు పెట్టారని, మొత్తం వరికుప్ప కాలి బూడిద అయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకుంటుం దని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే,అగ్రికల్చరల్ ఆఫీసర్ ద ృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వీఆర్వో సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి అధికారులకు తెలియజేస్తామని వెల్లారని అన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ వద్ద ధర్నా

**ఐటీడీఏ పీవో కి వినతి...**

**గంగవరం రంపచోడవరం పెన్ పవర్ డిసెంబర్19:**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నినాదాలు చేస్తూ సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ పీవో కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరముల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి కూలీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ గ్రామపంచాయతీ స్థాయిలో సుస్థిర శాశ్వత వనరులు ఏర్పాటు, గ్రామాల అభివ ృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ని మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు క ృషి ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇస్తున్న వేతనం నెలకు 5745లతో కుటుంబాలు బ్రతకడం కనాకష్టంగా మారిందని వారి కుటుంబాలను పస్తుల నుండి కాపాడేందుకు కనీస వేతనంగా 26,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరుతాయని ఫీల్డ్ అసిస్టెంట్లు భావించినప్పటికీ కానీ గత ప్రభుత్వం లో జరిగినట్లుగానే గత ఏడాది కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపులు పెద్ద ఎత్తున జరిగాయని ఆయన అన్నారు. ఇలాంటి ఒత్తిడిలా వలన ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని హత్యలకు గురవుతున్నారని అనేక చోట్ల బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారని దీనితో ఫీల్డ్ అసిస్టెంట్లు




నిత్యం అభద్రతో బ్రతుకు లీడుస్తున్నారని అన్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్ల పై రాజకీయ వేధింపులు అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందరరేగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదవసత్తు అంగవైకల్యం మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా 25 లక్షల కల్పించాలని, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని, పక్క గ్రామాలలో చేయించిన పని దినాలను వర్కు చేయించిన ఎపియాలకు కలపాలి, ఎన్ ఎం ఎస్ భవన్ ఇతర యాప్ల ఫైవ్ జిబి నెట్వర్క్ యాప్ లు వాడుతున్న సందరరేగా కొత్త మొబైల్ 5జి సిమ్ కార్డ్స్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వాలని కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు యూనియన్ నాయకులు మడి శ్రీనుబాబు దొర, కారం రామక ృష?, పత్రి వెంకటగిరి, సారపు బాపన దొర, కే సత్తిబాబు, వి మోహన్ రెడ్డి, కారం శాంత కుమారి. కత్తుల సోమిరెడ్డి. కత్తుల మంగిరెడ్డి. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై విస్తృత స్థాయి సమావేశం...



**అడ్డతీగ,ల పెన్ పవర్, డిసెంబర్ 19 :**శుక్రవారం అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో డిసెంబర్ 21 న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం పై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఐసిడిఎస్ సిబ్బంది కి మరియు ఏ.ఎన్.ఎం లతో అడ్డతీగల ఎంపీడీవో కుమార్ సమావేశము నిర్వహించారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి అధికారులు అందరూ ప్రజలలో అవగాహన కలించాలని ఎంపీడీవో తెలిపారు. ఏ ఏ గ్రామాల్లో పల్స్ పోలియో బూత్ లు ఏర్పాటు చేస్తున్నారో అక్కడ పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా మరియు ముందురోజే 0– 5 సంవత్సరాలలోపు పిల్లలు అందరికీ, పల్స్ పోలియో చుక్కలు వేయించాలని టామ్ టామ్ వేయించవలసిందిగా ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అడ్డతీగల మండలంలో మొత్తం 81 సెంటర్లు వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి బూత్ లోనూ 4 గురు సభ్యులలో అంగన్వాడీ వర్కర్లు కూడా పాల్గొని వారి పరిధిలో గల 0– 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందేలా పని చేస్తామని, ఐసిడిఎస్ సూపర్వైజర్ తెలిపారు. ప్రజలలో పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చని, అవగాహన కల్పించవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఈ కార్యక్రమం 3 రోజులు జరుగుతుంది అని మొదటి రోజు సెంటర్స్ వద్ద,తర్వాత రెండు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి ఎక్కడైనా పిల్లల పోలియో చుక్కలు అందకపోతే వేయడం జరుగుతుంది అని ఎంపీడీవో తెలిపారు . ఈ కార్యక్రమం గ్రామాల్లోనే కాకుండా మారుమూల ప్రాంతాలలో మరియు ఇటుకబట్టిలు, కోళ్ల ఫారాలు ,చేపలచెరువుల వద్ద ఉండే నివాసాలు మరియు బస్ స్టాండ్ ల వద్ద పిల్లలు ఉంటే పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని అన్నారు.

ప్రతి పాఠశాల లో ఉపాధ్యాయుల కు సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమం గురించి చెప్పి అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు పోలియో చుక్కలు వేయడం లో తమ క ృషి అందిస్తామని మండల విద్యాశాఖాధికారి తెలిపారు .

ఈ కార్యక్రమంలో తాసిల్దార్%చీ%. దొరకయ్య , మండల విద్యాశాఖాధికారి ఎం . శ్రీనివాస్ రావ్, దుప్పులపాలెం వైద్యాధికారి ఎం .స్పందన, ఎల్లవరం వైద్యాధికారి ఎం . దేవీ ప్రియాంక, డిప్యూటీ ఎంపిడిఓ వై. గణేష్ బాబు, పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మృతి తీరనిలోటు.

**–విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు.**

**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 19**:బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మ ృతి కళా రంగానికే కాకుండా, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో తీరని లోటని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం, మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గానుగుల శ్రీనివాస్, సంఘం నాయకులుకొత్తల ప్రసాద్, దివిలి అచ్చరావు, లక్కోజు శివ పలువురు నాయకులు అన్నారు. బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు శుక్రవారం ఉదయం మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయన మ ృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ హరికథలు, బుర్రకథలు, భజన కీర్తనలు ద్వారా ఎంతోమంది కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అమెరికాలో జరిగిన తానా సభలకు వెళ్లి మన దేశ సంస్క ృతి తప్పిడి గుళ్లతో పరిచయం చేసిన మహానుభావులు అన్నారు. చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి, చిల్లంగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ కర్త, కిర్లంపూడి గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి భీష్మాచార్యులుగా ఎన్నో సేవలు అందించిన కింతాడ సన్యాసిరావు లేకపోవడం సంఘానికి తీరని లోటు ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంక్షేమ సంఘం తరఫున వారి కుటుంబానికి ఇది తీరని లోటుగా భావిస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కామాక్షీ అమ్మవారి, విశ్వకర్మ, బ్రహ్మంగారి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com